అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 31 అక్టోబర్ 2023 పేజీలు : 04

# జిల్లాను ఎండబెట్టి ఇతర జిల్లాలకు నీటి తరలింపు సరైందికాదు..!

- పీఏబీఆర్ దెబ్బతింటే జిల్లా గొంతెండుతుందని పాలకులు గ్రహించాలి - పీఏబీఆర్‌లో 5 టీఎంసీలు నిల్వ చేసుకొని చెరువులన్నింటినీ నింపాలి
- ఎవరిని జైల్లో పెట్టాలని కాకుండా తాగు, సాగునీటి కష్టాలు తీర్చాలి - పీఏబీఆర్ సందర్శనలో ఏపీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్


పీఏబీఆర్ డ్యాంలో అధికారులతో మాట్లాడుతున్న ఏపీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్


డ్యాంను పరిశీలిస్తున్న డాక్టర్ సాకే శైలజానాథ్

**ఉరవకొండ, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాను ఎండబెట్టి ఇతర జిల్లాలకు నీటిని తరలించడం సరైన నిర్ణయం కాదని మాజీ మంత్రి, ఏసీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నీటి నిర్వహణపై అవగాహనలేక ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకొంటోందని విమర్శించారు. ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండల పరిధిలోగల పీఏబీఆర్ జలాశయాన్ని సోమవారం మధ్యాన్నం ఆయన పార్టీ స్థానిక నాయకులతో కలిసి సందర్శించి డ్యాంలో నీటి నిలువ, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో తదితర అంశాలపై అక్కడి ఇంజనీర్లతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజనాథ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎవరిని ఎన్ని రోజులు జైల్లో పెట్టాలని ఆలోచించకుండా జిల్లా ప్రజల తాగు, సాగు నీటి కష్టాల గూర్చి ఆలోచించాలని ఎద్దేవా చేశారు. పీఏబీఆర్‌లో ప్రస్తుతం 2 టీఎంసీల నీరు నిల్వవుండగా ఎంపీఆర్‌లో ఒక టీఎంసీకుపైగా నీరు ఉందన్నారు. పీఏబీఆర్‌లో 5 టీఎంసీల నీటిని నిలువ చేసుకొని చెరువులను నింపి ఆ తరువాతే నీటిని ముందుకు తీసుకెళ్లాలన్నారు. పీఏబీఆర్ క్రస్టు గేట్లు, లీకేజీలు చూస్తుంటే జలాశయం భద్రత ఆందోళనకరంగా ఉందని ప్రభుత్వ పెద్దలు,

మిగతా 3లో...

# జెసి సోదరుల రూటే సపరేటు

- రైతుల సమస్యలపై ఫోకస్ - పెద్దవడుగూరు మండలంపై కన్ను


రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా తాడిపత్రి జెసి సోదరుల రూటే సపరేటు, తమదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును నివసిస్తూ పలు నియోజకవర్గం టిడిపి నేతలు కళ్లకు కట్టుకుని సోమవారం చేశారు. అయితే రైతుల సమస్యలు ముఖ్యమైనట్లు జెసి సోదరులు సోమవారం పెద్దవడుగూరు మండలం లక్ష్ముంపల్లిలో సాగు నీరు సరిగా అందక దెబ్బతిన్న పత్తి, మిరప పంటలను పరిశీలించి రైతులతో ముచ్చట్లుముచ్చటిం చడం విశేషం. మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి ఇటీవల హెచ్ఎల్‌సి జిల్లా అధికారులు కలిసి పెద్దవడుగూరు ప్రాంత రైతులకు హెచ్ఎల్‌సి నీరు వదలాలని, పంటలు దెబ్బతింటున్నాయని విన్నవించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి ఆయన సోదరుడైన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, తాడపత్రి టిడిపి నియోజకవర్గఇన్‌చార్జ్ అస్మిత్‌రెడ్డి సోమవారం పెద్ద గూడూరు మండలంలో పర్యటించడం ద్వారా ఆ మండలంపై వారు ఫోకస్ పెట్టినట్లు అయింది. తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడు గూరు ఓటర్లు వైసీపీకి అండగా నిలబడుతూ వస్తున్నారు. 2019 శాసనసభ ఎన్నికల్లో పెద్దవడుగూరు మండలంలో వైసీపీకి భారీ మెజార్టీ రావడంతో వైసీపీ అభ్యర్థి పెద్దారెడ్డి, టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డిపై విజయం సాధించి జెసి సోదరుల కోటను బద్దలు కొట్టారు. ఈ నేపథ్యంలో పెద్దవడుగూరు మండలంలో తమ పట్టు నిలుపుకునేందుకు పెద్దారెడ్డి ఒకవైపు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు పెద్దవడుగూరు మండలంలో

మిగతా 3లో...

# జగనన్నకు చెబుదాం..స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి, అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఆర్డీఓ గ్రంధి శ్రీనివాస్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిప్యూటి కలెక్టర్లు సుధారాణి, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 412 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్జీదారులకు ఫోన్ చేసి సంతృప్తి స్థాయిలో అర్జీని పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతకం లేకుండా పిటిషన్‌కి ఎట్టి పరిస్థితుల్లో ఎండార్స్‌మెంట్ ఇవ్వరాదని, అర్జీదారుని సంతం లేకుండా ఎండార్స్‌మెంట్ ఇస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. స్పందన అర్జీలకు సంబంధించి రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, అగ్రికల్చర్, ఏపిఎస్‌పిడిసిఎల్, తదితర శాఖల నుండి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని వాటిని గడువులోపు పరిష్కరించాలన్నారు. ఆర్డీఓలు వారి పరిధిలోని తహాశీల్దార్లతో సమావేశాలు నిర్వహించి జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీల పరిష్కారంపై సమీక్ష నిర్వహించాలని, సకాలంలో అర్జీలను పరిష్కరిస్తున్నారా లేదా డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూము నుండి మానిటర్ చేయాలన్నారు. సరైన ఎండార్స్‌మెంట్ క్షేత్రస్థాయిలో పంచాయతీ సెక్రటరీలు ఏ విధంగా జగనన్నకు చెబుదాం అర్జీలకు ఎండార్స్‌మెంట్ ఇస్తున్నారో పరిశీలించాలన్నారు. సివిల్ డిస్ప్యూట్స్ విషయమై ఏర్పాటు చేసిన మండల, జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ కమిటీలలో కేసులను పరిష్కరించాలన్నారు. ఆర్డీఓలు సివిల్ ల్యాండ్స్‌కు సంబంధించి ఎని ్న పటిషన్లు వస్తున్నాయి, ఎన్ని పరిష్కరించారు అనేది కమిటీల్లో పరిశీలించాలన్నారు. మండల స్థాయి కమిటిలో తహాశీల్దార్, ఎంపిడిఓ, ఎస్‌హెచ్ఓలు వుండాలన్నారు. జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా పరిష్కరించడం ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, నగరపాలక సంస్థ కమీషనర్ భాగ్యలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇహషాన్‌బాష, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, వికలాంగుల సంక్షేమశాఖ ఎడి రసూల్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆర్అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఓ శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు బాలాజీ, పుణ్యవతి, ఈశ్వరయ్యశెట్టి, విశ్వనాథ్, స్పందన తహాశీల్దార్ వాణిశ్రీ, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రమణ్యం, డిఎల్‌డిఓ ఓబులమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన నిరుపేదలు

- గుడిసెలు తొలగింపుకు నిరసనగా ఆందోళన - ఎమ్మెల్యే ఇంటి వద్ద ఉద్రిక్తత వాతావరణం
- పోలీసులు నిరుపేదల మధ్యపెనుగులాట - సొమ్మసిల్లిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు


ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన మహిళలు


నిరసనకారులను బయటకు లాగుతున్న పోలీసులు

**పెనుకొండ, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను రెవెన్యూ, పోలీస్ అధికారులు తొలగించినందుకు నిరసనగా సోమవారం ఎమ్మెల్యేమాల గుండ్ల శంకర్‌నారాయణ ఇంటిని వ్యవసాయ కార ఇమక సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలు ముట్టడించి నరసన చేపట్టారు. వందలాది మంది పేద మహిళలు ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఇంటి వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వ భూముల్లో వేసుకున్న గుడిసెలు తొలగించడం అన్యాయమని తొలగించిన గుడిసెల స్థానాల్లోనే తమకు పట్టాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఇంటి గేటును తోసుకొని ఇంటిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. సీఐ రాజా రమేష్ ఆధ్వర్యంలో ఎస్సై రాజేష్, రమేష్‌లు ఇతర సిబ్బంది ఆందోలనకారులను బయటకు పంపించే ప్రయత్నాలు చేశారు. పోలీసులు, నిరుపేదల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దాదాపు గంటపైన జరిగిన ఈ తోపులాటలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్దన్న గంగాధర్‌లు సొమ్మసిల్లి స్పృహ తప్పి పడిపోయారు. ఎస్సై రాజేష్, మహిళా పోలీసుకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు బలవంతంగా నిరసన కారులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సొమ్మసిల్లా స్పృహతప్పిన గంగాధర్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గుడిసెలను తొలగించడం అన్యాయం

రెండు నెలలుగా ప్రభుత్వ స్థలంలో వేసుకున్న గుడిసెలను రెవెన్యూ పోలీస్ అధికారులు మూడు రోజుల క్రితం తొలగించి ధ్వంసం చేశారని బాధిత మహిళలు ఆరోపించారు. ఇల్లు లేక బదుగులుకట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇల్లుమంజూరు చేయాలని ప్రభుత్వానికి 90 రోజుల పథకంలో దరఖాస్తు చేసుకున్నామన్నారు. ఆరు నెలలు గడుస్తున్నా మాకు ఇల్లు మంజూరు చేయకపోవడంతో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్నామన్నారు. అధికారులు నిరంకుశంగా మమ్మల్ని వీధిపాలు చేశారని వారు విమర్శించారు. గుడిసెలు వేసుకున్న స్థానాల్లో ఇంటిపట్టాలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.


స్పృహ కోల్పోయిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు గంగాధర్

# వైసీపీ పట్ల ప్రజా విశ్వాసం ఎన్ని పార్టీలు కలిసినా ప్రజలు విశ్వసించరు

- జగనన్న సురక్ష ద్వారా జిల్లాలో 1.30లక్షల మందికి వైద్యసేవలు - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి


ఆరోగ్య సురక్ష క్యాంపులో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ప్రజలంతా వైసీపీని విశ్వసిస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కూడా ప్రజా విశ్వాసానికి అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తున్నారని, ఎన్ని పార్టీలు కలిసినా వైసీపీకి వచ్చే నష్టం లేమీ లేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఓల్డ్ టౌన్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అందుతున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి తెలుసుకుని అక్కడ అందుతున్న చికిత్సలపై ప్రజల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైద్యం, విద్య, ఎవరికీ భారం కాకూడదు అన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాల అభివృద్ధికై నాడునేడు కార్యక్రమం ద్వారా ఆయా రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల గుమ్మం వద్దకే వైద్య సిబ్బంది వెళ్లి వివిధ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 1.30 లక్షల మందికి వైద్య సేవలు అందించి అందులో వైద్య చికిత్సలు అవసరమైన 30 వేల మందికి వివిధ ఆసుపత్రులకు రెఫర్ చేశారని, వివరించారు. ముఖ్యమంత్రి జనహితమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తుంటే ముఖ్యమంత్రిని గద్దె దించాలన్న లక్ష్యంతో ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావాలంటున్నాయని విమర్శించారు. గతంలో కూడా జనసేన టిడిపిలు కలిసి పని చేసి అధికారం చలాయించాయని,

మిగతా 3లో...

# బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ రూట్ మ్యాప్ సిద్ధం

- 3వ తేది నుంచి చెన్నేకొత్తపల్లి మండలంలో యాత్రప్రారంభం - పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాలసునీత పిలుపు


బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు నియోజకవర్గంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి సంబంధించి మాజీ మంత్రిపరిటాలసునీత రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. నవంబర్ 3 తేదినుంచి కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి అనంతపురంలోని తన నివాసంలో అనంతపురం, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఏప రోజు లాంటి కార్యక్రమాలు చేయాలన్నది నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. ఈ నెల 3వ తేదిన రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. 4, 5వ తేదీల్లో అనంతపురం రూరల్ పరిధిలోని ఆకుతోటపల్లిలో కార్యక్రమం ఉంటుందన్నారు. 6, 7 తేదీల్లో ఆత్మకూరు మండలంలో 8, 9 తేదీల్లో రాప్తాడు మండలాల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిఆపరు. గతంలో ఎప్పుడూ లేని విధంగా చంద్రబాబు సూపర్ సిక్స్ అనే ఒక ఆరు అద్భుతమైన పథకాలను తీసుకొచ్చారని వీటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్న సమయంలోనే అధికార పార్టీ భయపడి ఆయన్ని అక్రమంగా అరెస్టు చేయించారని పరిటాలసునీత న్నారు. అధికార పార్టీ భయపడిందంటే ఆ పథకాలు ఎంత ప్రభావం చూపుతున్నాయో అందరికీ తెలుస్తోందన్నారు. అందుకే వీటిని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సునీత సూచించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆరు పథకాల గురించి వివరిస్తూ వారికి ఎంత లబ్ధి జరుగుతుందో తెలియజేయాలని ఆమె కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు రాష్ట్రానికి ఎంత చేశారన్నది ప్రజలకు బాగా తెలుసని, ఆయన ప్రజల నుంచి దూరం చేసే కుట్రలను మనం తిప్పికొడదామని సునీత పిలుపునిచ్చారు.

# ఎంపి గోరంట్ల మాధవ్‌పై తెలుగుదేశం ఫిర్యాదు

- చంద్రబాబును చంపాలని వైసిపి కుట్ర పండుతోందని మాజీ మంత్రి కాలువ ఫిర్యాదు
- నాలుగవ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ప్రతి అందజేత..


ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు జైల్లోనే చంపాలని వైసీపీ కుట్ర పన్నుతోందని, హిందూపురం ఎంపి గోరంట్ల మ ఆధవ్ వ్యాఖ్యలే ఇందుకు ఉదాహరణని, ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం

మిగతా 3లో...

# రైతులకు సబ్సిడీ ట్రాక్టర్లు మంజూరు చేయండి

- మొక్కజొన్న ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పండి - మంత్రిని కోరిన వేణురెడ్డి


మంత్రికి పుష్పగుచ్చం అందచేస్తున్న వేణురెడ్డి

**హిందూపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లను మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖామంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని హిందూపురం నియోజకవర్గం వైసిపి ముఖ్యనేత గుడ్డంపల్లి వేణురెడ్డి కోరారు. సోమవారం విజయవాడలో ఈ మేరకు మంత్రి నివాసానికి వెళ్లిన వేణురెడ్డి వ్యవసాయ పట్టు రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందచేశారు. హిందూపురం నియోజకవర్గంలో రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లను మంజూరు చేసి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత విభాగం ఉమ్మడి అనంతపురం జిల్లా మేనేజర్‌కు ఫోన్ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా హిందూపురం ప్రాంతంలో మొక్కజొన్న సాగు రైతులు ఎక్కువగా వున్నందున ఈ ప్రాంతంలోనే మొక్కజొన్న ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పితే రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. తాము పండించిన పంటను ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయాలు చేసే బదులు స్థానికంగా యూనిట్ వుంటే సరైన ధర, ఇక్కడి నుండే ఉత్పత్తులు జరుగుతాయన్నారు. ప్రాసెసి ంగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఎవరైనా ఔత్సాహికులు ముందుకు వస్తే అందుకు కావాల్సిన సబ్సిడీ యంత్రాలు ఆర్థిక సహకారం అందిస్తామని మంత్రి ఈ సందర్భంగా వేణురెడ్డికి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి వున్నారు.

వార్త జాతీయ దినపత్రికకు
రిపోర్టర్స్ కావలెను
అశేష పాఠకుల ఆదరాభిమానాలందుకున్న
వార్త జాతీయ దినపత్రికకు
ఈ క్రింది సెంటర్లలో రిపోర్టర్లు కావలెను.
తాడిపత్రి రూరల్, పెద్దపప్పూరు,
పెద్దవడుగూరు, వజ్రకరూరు
: అర్హతలు : డిగ్రీ ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి.
వయస్సు 40 సం॥ల లోపు
ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా & 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో
04-11-2023న ఉదయం 10 గం॥లకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు
వార్త ప్రాంతీయ కార్యాలయం
డిసిఎంఎస్ కాంప్లెక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన, అనంతపురం.
: బ్యూరో : 9000931412
: బ్రాంచ్ మేనేజర్ : 9848996402

02ATP27.qxd:02ATP27.qxd 31/10/23 10:53 PM Page 1



## అర్హులందరికి సంక్షేమ పథకాలు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



సంక్షేమ ప్రతులను అందచేస్తున్న దీపికావేణు

అర్హత వున్న ప్రతి ఒక్కరికి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని హిందూపురం వైసిపి సమన్వయకర్త దీపికావేణు అన్నారు. సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 2వవార్డు చౌడేశ్వరికాలనీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా దీపిక ఇంటింటికి వెళ్లి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు సవ్యంగా అందుతున్నాయా అంటూ ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలో సంక్షేమానికి చిరునామాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఎంత మేలు జరిగింది అనేది ఒకసారి తేడాలు గమనించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. గత నాలుగేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలతో పేదవారికి అండగా నిలిచారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకటరమణ, కౌన్సిలర్లు శివ, ఆసిఫ్, షాజియా, పార్వతి నాగరాజు, మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పశువధశాలలపై చర్యలు తీసుకోండి

**హిందూపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



కమీషన్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని పరిగి రోడ్డు శ్రీరామ్‌రెడ్డి పంప్‌హౌస్ ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పశువధశాలలపై చర్యలు తీసుకోవాలని సోమవారం ఆ ప్రాంత ప్రజలు విశ్వహిందూపరిషత్ సభ్యులు మున్సిపల్ కమీషనర్ భవానిప్రసాద్‌కు వినతిపత్రం అందచేశారు. పట్టణంలో అక్రమంగా నిర్వహిస్తున్న పశువధశాలలను వెంటనే పట్టణం నుండి దూర ప్రాంతాలకు తరలించాలని వారు డిమాండ్ చేశారు.

## విగ్రహం ఏర్పాటుకు విరాళం

**హిందూపురం టౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



విరాళం అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని మేలాపురం ధన్‌రోడ్డులో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న 27 అడుగుల ఏకశిలా రాతి విగ్రహం ఏర్పాటుకు హిందూపురం పట్టణానికి చెందిన ఆనంద్ సోమవారం కమిటీ సభ్యులకు 1.25 లక్షల రూపాయలను విరాళంగా అందచేశారు. ఆంజనేయస్వామి ఏకశిలా విగ్రహంలో తాను కూడా భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని దాత తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆనంద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## భౌతికకాయానికి నివాళులుఅర్పించిన తెదేపా కన్వినర్ శ్రీరాములు

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 30 ప్రభాతవార్త,**



సంతాపం తెలుపుతున్న దృశ్యం

మండంలోని పడమటి కోడిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అంజినేయులు భార్య మారెక్క అనారోగ్యంతో అదివారం రాత్రి మృతిచెందింది విషయం తులుసుకొన్న తెలుగుదేశంపార్టీ మండల కన్వినర్ పాలబండ్ల శ్రీరాములు మృతురాలికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంభ సభ్యులను పరామర్శించి తెలుగుదేశంపార్టి అండగావుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు నాయకులు నివాళులు అర్పించారు.

## ఆర్డీటి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**కంబదూరు,అక్టోబర్ 30,ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న సిడిపిఓ దృశ్యం

మండల పరిధిలోని నూతిమడుగు గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డీటి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల హక్కులు లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వనజ అక్కమ్మ మాట్లాడుతూ పుస్తకాలు మోసే వయసులో పుస్తెల భారం వద్దని అన్నారు. ప్రధానంగా బాలల పట్ల వివక్షత, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు పురుగుతున్న ఈ రోజుల్లో బాలలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. అడపిల్లకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహాలు చేయాలని తెలియజేశారు. బాల్య వివాహాల చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు చేయడం నేరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ, మెడికల్ ఆఫిషర్ ప్రసన్న కుమార్, ఎం.ఎల్.హెచ్.పి ఎర్రిస్వామి నాయక్, విఆర్ఓ రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది శ్రీలత, ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగరాజు, శివకుమార్, బ్రంహానంద, కవిత, మహేష్, తిప్పేస్వామి, రంగనాథ్, సజాత, శ్రీనివాసులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థినిలు

## గురుకుల పాఠశాల ప్రైనేజీ సమస్యలను పరిష్కరించండి

**కంబదూరు,అక్టోబర్ 30,ప్రభాతవార్త:**

మండలపరిధిలోని తిమ్మాపురం బాలికలగురుకుల పాఠశాలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ జేఏసి దళితగిరిజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్పందనకార్యక్రమంలో మండలడిప్యూటి తహశీల్దార్ నారాయణస్వామి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు డాబా రమేష్ మాట్లాడుతూ హాస్టల్ నుండా వెలువడే వ్యర్థపు నీరు డ్రైనేజీ ద్వారా బయటకు వెళ్లకుండా ప్రక్కప ఉన్న భూమి యజమాని అడ్డుకట్ట వేసినట్లు తెలుస్తుంది. దీంతో విద్యార్థినీలు జ్వరాల బారిన పడుతున్నారు. ఈ విషయం విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావడంతో సమస్యను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. కావున అధికారులు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ జేఏసి మండల కార్యదర్శి నాగరాజు, ములకనూరు తిమ్మానాయుడు, తిమ్మాపురం శివ, తిమ్మరాజు, సురేష్ పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగం

**లేపాక్షి, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన వేరుశనగ పంట కోత ప్రయోగాన్ని సోమవారం మండల వ్యవసాయాధికారి శ్రీలత పర్యవేక్షణలో నిర్వహించారు. లేపాక్షి గ్రామంలో వర్షాధారం కింద గోపాలకృష్ణ పొలం సర్వేనెంబర్ 51-2బి1లో 0.34 సెంట్ల విస్తీర్ణంలో 5 ఇంటు 5 మీటర్ల విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం నిర్వహించగా 0.530 కిలోల దిగుబడి వచ్చినట్లు ఎఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ పుష్పలత, విఎస్ఎ తిరుమలేష్, విఎఎ రఘు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఎస్ఐగా గోపి

**లేపాక్షి, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన గోపి

లేపాక్షి మండల ఎస్ఐగా గోపి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఓబులదేవరచెరువు ఎస్ఐగా పనిచేస్తూ లేపాక్షికి బదిలీపై వచ్చారు. ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన గోపి మాట్లాడుతూ లేపాక్షి మండలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తాను బాధ్యతలను నిర్వహిస్తానన్నారు. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నివారించేందుకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనకు రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే వారికి అన్ని విధాలుగా న్యాయపరంగా సహాయ, సహకారాలు అందిస్తానని ఎస్ఐ పేర్కొన్నారు.

## ఘనంగా చెరువుగంగమ్మ దేవత విగ్రహప్రతిష్ఠ

**లేపాక్షి, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



గంగమ్మదేవతను ప్రతిష్ఠించిన దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షి పెద్దచెరువులో వెలసిన చెరువు గంగమ్మ గ్రామదేవత విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం లేపాక్షి గ్రామ పెద్దలు, రైతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బైపాస్ జాతీయ రహదారి లేపాక్షి పెద్దచెరువులో ఏర్పాటు చేసిన తరువాత చెరువు గంగమ్మ విగ్రహం నీటిలో పూర్తిగా మునిగిపోయింది. దీంతో లేపాక్షి గ్రామ పెద్దలు, రైతులు, భక్తులు నిధులు సమకూర్చుకుని నూతనంగా ఆలయం నిర్మాణం చేపట్టారు. సోమవారం ఉదయం 6గంటలకు చెరువుగంగమ్మ (బయలు గంగమ్మ) దేవత విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురోహితులు వేదమంత్రాల నడుమ నిర్వహించారు. భక్తజన సందోహం మధ్యన చెరువుగంగమ్మ విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం కన్నులపండుగా జరిగింది. ఉదయం గణపతిపూజ, కలశస్థాపన, నవగ్రహ పూజ, చెరువు గంగమ్మ దేవతకు పంచామృతాభిషేకం, మూలమంత్ర హోమం, నవగ్రహశాంతి హోమము, మహామంగళహారతి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు, మహిళలు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## గంగమ్మ దేవాలయం నిర్మాణానికి విరాళం

**లేపాక్షి, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



విరాళం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షిలోని పెద్దచెరువు సమీపంలో వున్న ఆంజనేయస్వామి దేవాలయం పక్కన వున్న గంగమ్మ దేవాలయం నిర్మాణానికి ఆంధ్రప్రభ విలేకరి ప్రభాకర్‌రెడ్డి కుటుంబం తరుపున దేవాలయం అభివృద్ధికి 10 వేల రూపాయలను గ్రామ పెద్దలకు అందచేశారు. సోమవారం గంగమ్మ విగ్రహప్రతిష్ఠ సందర్భంగా దేవాలయంలో పూజలకు వెళ్లిన ప్రభాకర్‌రెడ్డి పూజలు చేయించిన అనంతరం దేవాలయం అభివృద్ధి గురించి గ్రామ పెద్దలను అడిగి తెలుసుకుని తమవంతు కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామ పెద్దలు ప్రభాకర్‌రెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గౌరమ్మ పండుగ వేడుకలు

**కనగానపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు, చిన్నారులు

మండల కేంద్రంలో సోమవారం గౌరమ్మ పండుగ సందర్భంగా మహిళలు, చిన్నారులు చీరలతో ముస్తాబుగా తయారై గౌరీదేవి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి పూజలుచేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ముగ్గురు విద్యుత్‌శాఖ ఉద్యోగులపై వేటు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** హిందూపురం విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులపై వేటుపడింది. హిందూపురం పట్టణంలోని ఓ నీటి ప్లాంట్ విద్యుత్ చౌర్యం జరుగుతున్నట్లు గుర్తించారు. దీంతో సంబంధిత నీటి ప్లాంట్ యజమానికి భారీగా జరిమానా కూడా విధించారు. అయితే ఇంత కాలం జరుగుతున్నా ఎందుకు నిర్లక్ష్యం వహించారని దీని కారణంగా లైన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌నాయక్‌ను బాధ్యున్ని చేస్తూ సస్పెండ్ చేశారు. అదేవిధంగా ఈ నెల 19వతేదీన హిందూపురం రూరల్ సంతేబిదనూరు వద్ద విద్యుత్ ప్రమాదంలో ఓ ప్రైవేటు వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన తెలిసిందే. అయితే ఇక్కడ ఒక ప్రాంతానికి ఎల్‌సి తీసుకుని మరో ప్రాంతంలో మరమ్మతులు చేస్తుండగా ప్రైవేటు వ్యక్తి హనుమంతు విద్యుత్‌షాక్ గురై తీవ్ర గాయాలయ్యాయి. దీనికి లైన్‌మెన్ మురళి కారణంగా భావిస్తూ అదే విధంగా ఒక ఆపరేటర్‌ను బాధ్యున్ని చేస్తూ సస్పెండ్ చేసినట్లు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ భూపతి తెలిపారు.

## రైతుకు ఎకరాకు 30వేలు నష్ట పరిహారం అందించాలి

**కనగానపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



తహాశీల్దారు రమాదేవికి వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

మండల కేంద్రం లోని తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు తహాశీల్దారు రమాదేవికి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఖరీఫ్ సాగులో పంటలు పెట్టి వర్షాలు లేక పంటలు ఎండిపోయాయని వెంటనే ప్రభుత్వం రైతులకు ఎకరాకు 30వేలు పరిహారం ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా అందించి ఆదుకోవాలని అలాగే ఉపాధి పనులు 100 రోజుల నుంచి 200 రోజులకు పెంచాలని ఉపాధి కూలీకి ప్రతిరోజు 500కూలీ అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెల్లం మహాదేవ్, సిపిఐ మండల కార్యదర్శి బాలరాజు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలగొండ మల్లికార్జున, రైతు సంఘంనాయకులు నాగరాజు, గోవిందు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తికి గాయాలు



గాయపడిన వ్యక్తి దృశ్యం

**ధర్మవరం,అక్టోబర్ 30,ప్రభాతవార్త:** పట్టణంలో వైఎస్ఆర్ కాలనీకి చెందిన కేశవ (26) అను వ్యక్తి తన ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో ఉన్నఫలంగా ఆటోలో డిజల్ అయిపోవడంతో ఆటోలోకి డీజిల్ నింపుతూ ఉండగా పక్కనే ఉన్న కట్టెల పొయ్యి మీద వేడి నీళ్లు కాగబెడుతూ ఉన్న సమయంలో ప్రమాదవశాత్తు నిప్పులు ఎగిరిపడి డీజిల్ అంటుకోని కేశవకు రొమ్ము మీద కాలి గాయాలు కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం కేశవను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో ప్రమాదం నుండి బయటపడ్డాడు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఇద్దరు టీచర్లు సస్పెన్షన్

**- ముగ్గురిపై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ఫ్రేమ్**

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

ఈనెల 28వ తేది రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్ జిల్లాలో మూడు పాఠశాలలు ఒక గవర్నమెంట్ ఐటిఐ కళాశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీకి సంబంధించి మొత్తం రిపోర్టును డిఇఒ ద్వారా ప్రిన్సిపల్ సెక్రెటరీ తెప్పించుకోవడం జరిగింది. ఆ రిపోర్టు ఆధారంగా అనంతపురం పట్టణంలో తారకరామ కొట్టాలలో ఉన్న మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో పనిచేస్తున్న టీచర్ భాగ్యలక్ష్మి, పి.యాలేరు ప్రాథమిక పాఠశాలలో టీచర్ జయమణిలను సస్పెన్షన్ చేయడం జరిగింది. అదే విధంగా అనంతపురంలో కోర్టురోడ్డులో ఉన్న నెహ్రూ పాఠశాల హెచ్‌ఎం గంగాధర్‌కు ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ఫ్రేమ్ చేయడం జరిగింది. అలాగే అనంతపురం ఎంఈఓ-1 వెంకటస్వామి, ఆత్మకూరు ఎంఈఓ-1 నరసింహారెడ్డిలకు కూడా ఆర్టికల్ ఆఫ్‌చార్జెస్ ఫ్రేమ్ చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. అయితే డిఈఓ ఆఫీసులో ఎపిఓగా పనిచేస్తున్న సబ్జెక్టు టీచర్ నాగరాజును ఎందుకు ఆఫీసులో పెట్టుకున్నారు...? ఎందుకు స్కూలుకు పంపించలేదు..? సబ్జెక్టు టీచరును టీలు ,టిఫిన్‌లు అందించడానికి పెట్టుకున్నారా.. అని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రెండురోజుల క్రితం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా డిఈఓను ప్రశ్నించడం జరిగింది. అయితే అ సబ్జెక్టు టీచరు పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

## ఓటరు జాబితా సక్రమం చేసి విడుదల చేయాలి

**- టిడిపి మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ - సర్వర్ ప్రాబ్లమ్‌తో.. తదుపరి జాబితా సమయంలోగా సరిచేస్తాం - తహశీల్దార్ ప్రతాపరెడ్డి**

**గుంతకల్లు, అక్టోబర్ 30 ప్రభాతవార్త**



తహశీల్దార్ ప్రతాపరెడ్డి వద్ద సమీక్షలో చర్చిస్తున్న టిడిపి శ్రేణులు.

రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఉత్తర్వుల మేరకు గుంతకల్లు పట్టణం, మండల ప్రాంతాల వార్డుల ఓటరు జాబితా వివరాలను సక్రమం చేసి విడుదలకు చర్యలను చేపట్టాలని, పార్టీల విజయకేతన భవిష్యత్తు నిర్ణేతలుగా ఉన్న ఓటర్లు పట్ల అలసత్వం తగదని తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డిని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్‌కు ఆయనతో పాటు పలువురు టిడిపి శ్రేణులు వినతిపత్రంను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషనర్ ఉత్తర్వుల ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో అవకతవకలుగా ఉన్న వాటి పరిశీలనలో బూత్ లెవల్ ఆఫీసర్ చేసిన ఓటరు పరిశీలనలో తప్పుల పట్ల సవరణ చర్యలు చేపట్టకుండా అలాగే విడుదల చేయడం పార్టీల విజయకేతనంకు అడ్డంకిగా మారుతుందన్న సత్యాన్ని విస్మరించడం తగదన్నారు. సదరు విషయంపై స్పందనగా ఎంఆర్ఓ మాట్లాడుతూ తాము ఓటరు జాబితా సవరణ చర్యలలో భాగంగా సర్వర్ ప్రాబ్లమ్ వలన ఆయా అవకవతవకల పట్ల సరిచేయడం సాధ్యం కాలేదని, సవరణ లేమిగా పంపించామని, తదుపరి జాబితా విడుదల సమయంలోగా పరిశీలించి తొలగింపు చర్యలు చేపడతామని పేర్కొంటూ సముదాయింపుగా హామీ ఇవ్వడం గమనార్హం. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ లెవెల్ ఏజెంట్ కో ఆర్డినేటర్ ముక్కన్నగారి రామాంజినేయులుతో పాటు పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జులు ఆర్.పవన్‌కుమార్‌గౌడ్, కేశప్ప, గుమ్మనూరు వెంకటేష్, హనుమంతు, మల్లికార్జున, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, సంజీవ్‌కుమార్, రాయల్ రామయ్య, పాతకొత్తచెరువు గోపాల్, జింకల జగన్నాథ్, రంజాన్, ఫజ్లు, నందీశ్వర్, నల్లదాసరిపల్లి గోపాల్, రాయల్ వెంకటేష్‌లతో పాటు పలువురు క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**కొత్తచెరువు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

పౌరులు ప్రతి ఒక్కరూ తమ హక్కులపై అవగాహన కలిగిఉండాలని కొత్తచెరువు ఎస్ఐ సురేష్‌బాబు తెలియజేశారు. సోమవారం మండల పరిధిలోని మైలసముద్రం గ్రామంలో తహశీల్దార్ రామాంజినేయ రెడ్డి, ఎస్ఐ సురేష్‌బాబులు ఎస్‌సికాలనీనందు సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారిహక్కులు తెలియజేయడంతో పాటు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటుంటే ధైర్యం తమ దృష్టికితీసుకురావాలని, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



హక్కులపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సురేష్ బాబు

## కౌన్సిల్ సమావేశపు నిభంధనలకు తూట్లు... తూతూమంత్రంగా... అర్ధాంతరంగా సమీక్షకు ముగింపు పలికిన వైనం...

**- ఇదీ గుంతకల్లు కౌన్సిల్ వారి సాధారణ సమావేశం... - పట్టణంలో నీటి సరఫరా మూడు రోజులకు ఒకమారు... - మున్సిపల్ కమీషనర్**

**- ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే... సమావేశంలో నేలపై కూర్చుంటాం టిడిపి వార్డుల కౌన్సిలర్లు హెచ్చరికలు**





మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మెన్, కమీషనర్‌లు..మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో హాజరైన పార్టీల సభ్యులు.

**గుంతకల్లు, అక్టోబర్ 30 ప్రభాతవార్త**

అటు ప్రజల సమస్యల పరిష్కారంలోను, ఇటు కౌన్సిల్ సమావేశపు నిభంధనలకు తూట్లుగా అధికారపార్టీ సభ్యుల తీరులో చర్చలు సాగిన తీరులో సమస్యల పట్ల చర్చలు తూతూ మంత్రం అన్న విధానంగా అర్ధాంతరంగా సమీక్ష ముగింపు పలికిన వైనంలో గుంతకల్లు పురపాలక కౌన్సిల్ వారి సాధారణ సమావేశం జరిగింది. సోమవారం గుంతకల్లు పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మునిస్పల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున పర్యవేక్షణలో కౌన్సిల్ వారి సాధారణ సమావేశం సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. సదరు సమీక్షలో ప్రధానంగా పట్టణంలో నీటి సరఫరాలో జరుగుతున్న జాప్యంతో కూడిన సమయపాలన లేమిపై అధికారపక్షం వైకాపాతో పాటు తెదేపా సభ్యులు సమీక్షించారు. సదరు సమీక్షలో మున్సిపల్ కమీషనర్ స్పందిస్తూ పట్టణంలో నీటి సరఫరాలో భాగంగా మూడు రోజుల అనంతరం నీటి సరఫరా చర్యలు చేపట్టామని, ప్రజలకు అవగాహన కల్పించి సహకరించాలని పేర్కొన్నారు.

ఈక్రమంలోనే అజెండాలోని 1,2 అంశాలులో వివరాలు పారదర్శకంగా లేవని, గతంలో వివరాలు పూర్తిగా ఉండేవని, ట్రాక్టర్ వాహనాలు ఎన్ని, వాటి ద్వారా ఎన్ని ట్రిప్పులు, ఎంతమేర వారికి చెల్లింపులు ఇస్తున్నట్లు అని టిడిపి కౌన్సిలర్ కృపాకర్ ప్రశ్నించగా ఆయా వివరాలు వర్కులు వార్డుల కౌన్సిలర్లు పర్యవేక్షణలో అధికారుల ఆధ్వర్యంలో పనులు చేపడతారని కమీషనర్ స్పందించారు. నీటి పంపిణీ 3రోజులకు ఓమారు అన్న విషయంలో నిభంధనలను ఖచ్చితంగా పాటించాలని, మరింత సమయం కాలంగా నీటి విడుదల పట్ల ప్రజల్లో అసహనం వ్యక్తం చేస్తారని కృపాకర్ పేర్కొన్నారు.

మున్సిపాల్టీ నుండి నూతన పనులకు నిధులు విడుదల అంటున్నారని, గతంలో ఇచ్చిన ఆయా పనుల పట్ల అలసత్వం తీరుందని, ప్రజలు ప్రధానంగా మున్సిపాల్టీకి ఆదాయంగా వివిధ పన్నుల చెల్లింపులు చేస్తున్నా వారికి తగు న్యాయం చేయడంలో జాప్యం జరుగుతున్న తీరు భాధాకరంగా ఉందన్నారు. ఈక్రమంలో వైకాపా కౌన్సిలర్లు మాట్లాడుతూ దోనిముక్కల రోడ్డు, ఇందిరమ్మ కాలనీ, సంతోష్‌నగర్ ప్రాంతాలలో నీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైల్వే కాలనీల ప్రాంతాలలో అపరిశుభ్రతగా ఉందని, దీంతో ప్రజలకు ప్రాణాపాయంగా ఉందని, తక్షణం రైల్వే అధికారులతో సమీక్షించి రైల్వే కాలనీ ప్రాంతాలలో శుభ్రతలకై చర్చలు చేపట్టాలని వైకాపా సభ్యుడు సుమోభాషా డిమాండ్ చేశారు.

కాగా అధికార పార్టీకి చెందిన 37వ వార్డు కౌన్సిలర్ వై.సుధాకర్ తన భాధను వ్యక్తం చేస్తూ తన వార్డులో భాగంగా షికారి కాలనీలో డ్రైనేజ్ పనుల నిర్వహణకు నిధుల సమకూర్చారని, వాటి నిర్మాణ పనులను కాంట్రాక్ట్‌కు 6మార్లుగా టెండర్లు ప్రకటించినా కాంట్రాక్టర్‌లు ముందుకు రాలేదంటూ దాటవేస్తున్న తీరు భాధాకరంగా ఉందన్నారు. వారు కూడా మనుష్యులే అన్న విషయంను గుర్తించాలని, అక్కడ అభివృద్ధి పనులకు కార్యాలయంలో పలువురు అధికారులు పక్షపాతధోరణి తీరులో డొంకతిరుగుడుగా వ్యాఖ్యలు చేస్తూ కాంట్రాక్టర్లను టెండర్లు వేయకుండా అడ్డుకుంటున్న తీరు తన దృష్టికి వచ్చిందని, ఈ విషయంలో కమీషనర్ గారూ... చొరవ తీసుకుని తన వార్డుకు న్యాయం చేయాలని కోరారు. దీంతో కమీషనర్ స్పందిస్తూ తాను పర్యవేక్షించి పనుల నిర్మాణంకు సహకరిస్తానని హామీ ఇవ్వడం గమనార్హం, పట్టణంలో వివిధ వార్డుల సమస్యలు పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం తీరు తగదని, ప్రజలకు జవాబుదారు తనం వార్డుల కౌన్సిలర్లుగా తమపై భాధ్యత ఎంత ఉందో గుర్తించాలని పలువురు వార్డుల సభ్యులు ఏకరువు పెట్టడం కొసమెరుపు, పట్టణ అభివృద్ధికి గాను 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులు సమృద్ధిగా ఉన్నాయని, ఆయా నిధులతో పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమీషనర్ పేర్కొన్నారు. మున్సిపల్ పాత బాలికల ఉన్నత పాఠశాలకు సంబందించి గతంలో ఉన్న స్థలం ప్రస్తుతం నిర్వీర్యంగా ఉండటంను గుర్తించామని, గతంలో తీసుకున్న నిర్ణయాలకు కాకుండా నూతనంగా ప్రస్తుత నూతన పరిజ్ఞాన సాంకేతిక చర్యలుగా మంచి వ్యాపార సముదాయ కేంద్రంగా నాలుగు రోడ్లు కూడలిగా తీరిచ ఆడిటోరియం నిర్మాణం పనులపై దృష్టి సారించామని, ఆ విదంగా చర్యలుకై ప్రభుత్వంకు నివేదికలు తయారు చేసి పంపి ంచి గుంతకల్లు పట్టణ అభివృద్ధి సాధికారిత చర్యలు తీసుకుంటామని కమీషనర్ పేర్కొన్నారు.

తదుపరి అజెండాలోని పలు అంశాలపై చర్చలు సాగించేందుకు టిడిపి సభ్యులు యత్నించగా టిబి రోడ్డులో నూతనంగా షెడ్ల నిర్మాణంపై చర్చ జరిపేయత్నంకు భంగకరం చేస్తూ ఆ వార్డు సభ్యుడు అజెండాను ఆమోదం తెలుపుతున్నట్లు ప్రకటించగానే అటు అధికారులు, ఇటు అధికార పార్టీ సభ్యులుతో పాటు చైర్‌పర్సన్ కూడా ముగింపు అంటూ లేవడంతో టిడిపి సభ్యులు అభ్యంతరం చెప్పారు.

జరుగబోవు చర్చలు తమ ఇంటివి కాదంటూ ప్రజల సమస్యల పరిష్కారం పట్ల ఇలా అర్ధాంతరంగా ముగింపు పలకడం తగదని, వార్డులలో ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే రాబోవు కౌన్సిల్ సమావేశంలలో నేలపై కూర్చుని నిరసనగా తాము హాజరు అవుతామని టిడిపి సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఈక్రమంలోనే అధికార పార్టీకి చెందిన కో ఆప్షన్ సభ్యుడు కౌన్సిల్ సమావేశపు నిభంధనలను అతిక్రమణగా అపహాస్యం తీరును కొనసాగిస్తున్న తీరు హేయంగా ఉందని, ఆయన భాధ్యతారాహిత్యం తీరుకు నిదర్శనమని, అధికార పార్టీ తమకే చెల్లును అన్న ధీమాగా వ్యవహారిస్తుండటం ఆయన విజ్ఞతకే తెలియాలని, గతం నుండి ప్రస్తుతం వరకు ఆయన తీరు మారకపోవడం హేయమని పలువురు సభ్యులు గుసగుసలాడుకోవడం కొసమెరుపు, కాగా సదరు సమావేశంకు ఇరువురు వైస్‌చైర్మెన్లు గైర్హాజరు కావడం గమనార్హం.

## జగనన్న ఆరోగ్య సురక్ష తో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు
### మండల ప్రజాప్రతినిదులు జడ్పిటీసీ,ఎంపీపీ

బుక్కరాయసముద్రం అక్టోబర్ 30 ప్రభాతవార్త
జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు మెరుగైయినా వైద్యసేవలు అందించాలని జడ్పిటీసీ నీలం భాస్కర్,ఎంపీపీ సునీత అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దండువారిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ పేద ప్రజలకు మెరుగైయినా వైద్యసేవలు అందించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహాన్‌రెడ్డి గ్రామ స్థాయిలోనే విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటుచేసి వారికి ఫ్యామిలీ డాక్టరును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ధీర్ఘకాలిక జబ్బులకు ఆర్యోశ్రీ వర్తించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నా రు.అనంతరం అంగన్వాడి సిబ్బంది గ్రామ ప్రజలకు పలు వ్యాధుల పై పౌష్ఠిహారం లోపాల పై గర్భవతులకు బాలికలకు గల అనీమీయా గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో 506 మందికి చికిత్సలు అంది ం చారు.ఈ కార్యక్రమంలో వారి తో పాటు గ్రామ సర్పంచు బండి రేణుకా, ఎంపీటీసీ గాయిత్రి, వైస్ సర్ప ంచు పద్మనాభయ్య, ఎం పిడిఒ తేజోత్స్న ,జెసిఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, జిల్లా వైద్యా దికారులుడాక్టర్ బి.దేవి, జిల్లా ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ సుజాత. మండల ప్రత్యేక అది. కారి శ్రీదేవి,వైద్యాదికారి స్వాతి లక్ష్మి, డాక్టర్ శ్రీహర్ష,డాక్టర్ వెంకట రమణ,సిహెచ్ఒ మోహన్‌రావు, ఇఒఆర్‌డి దామో దరమ్మ,అంకే నరేష్,బండి రామక్రిష్ణ, వైద్య సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.


వైద్యాశిబిరాన్ని పరిశీలిస్తున్న అదికారులు

## మండల స్పందనకు ప్రతి మండల స్థాయి అధికారి హాజరుకావాలి
### జిల్లా స్థాయి స్పందనకు ఏవిధంగా జిల్లా అధికారులు హాజర్వుతూన్నారో - అదే విధంగా మండల స్థాయిలోని అధికారులు స్పందనకు హాజరుకావాలి - వారంలో ఒక్కరోజు జరిగే కార్యక్రమానికి హాజరూకాని అధికారులు మండలానికి ఎందుకు - సంతకాలు పెట్టి వెళ్ళిపోయే అధికారులు స్పందనకు వచ్చిన ఒక్కటే రాకున్న ఒక్కటే, వెటర్నరీ డాక్టర్‌కు స్పందన కార్యక్రమానికి మినహాయింపు - తహాశీల్దార్ విజయలక్ష్మి.

అనంతపురం రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండల తహాశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరు తప్పని సరిగా హాజరుకావాలని రూరల్ మండల తహాశీల్దార్ విజయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అధిక శాతం మంది హాజరుకాకపోవడంతో ఆమె అగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా స్థాయిలో జరిగే స్పందన కార్యక్రమానికి ఏవిధంగా జిల్లా స్థాయి అధికారులు హాజరు అవుతున్నారో ఆదే విధంగా మండల స్థాయిలో జరిగే స్పందన కార్యక్రమానికి మండల అధికారులు అందరు తప్పకుండా హాజరు కాలన్నారు. మండల స్థాయి అధికారులు వారంలో ఒక్కరోజు జరిగే స్పందన కార్యక్రమానికి హాజరు కాకుండా వారు పనులు ఉన్నాయి అంటే వారికి పనులు ఉంటే తహాశీల్దార్‌కు పనులు లేకుండా ఖాళీగా స్పందనలో కుర్చోవ డం జరుగుతుందా ఎన్ని పనులు ఉన్నా ప్రతి మండల అధికారి సోమ వారం జరిగే స్పందన కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలి ఇందులో ఒక్క వెటర్నరీ డాక్టర్‌కు మినహయింపు ఉంటుంది ఎందుకంటే గ్రామాల్లో పాడిరైతులు తమ పాడి పశువులను వైద్యశాలకు పిలుచుకువస్తారో తెలియదు అందుకోసం వెటర్నరీ డాక్టర్లు వారు ఎప్పుడు పాడిరైతులకు అందుబాటులో ఉండాలని కావున వెటర్నరీ డాక్టర్లు కాకుండా వారి కింది స్థాయి సిబ్బందిని స్పంద నకు పంపిస్తే సరిపోతుంద న్నారు. మండలంలో వారానికి ఒక్కరోజు జరిగే స్పందన కార్యక్ర మానికి హాజరుకాని అధికారులు ఉన్నా ఒక్కటే లేకున్న ఒక్కటేన్నారు. స్పందన కార్యక్రమానికి హాజరై సంతకాలు పెట్టి వెళ్ళే అధికారులు స్పందన కార్యక్రమానికి రావద్దని అలాంటి అధికారులు వచ్చినా ఒక్కటే రాకున్నా ఒక్కటేనన్ని ఆమె అగ్రహం వ్యక్తం చేశారు.వచ్చే స్పందన కార్యక్రమంలో ప్రతి మండల అధికారి హాజరుకాకపోతే తీవ్ర పరిణామాలు ఎదుకోవాలసి వస్తుందని కావున ప్రతి మండల స్థాయి అధికారి స్పందన కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలన్నారు.ఈ కార్యక్రమంలో డిటీ రాజా,సర్వేయర్ ప్రతాప్‌రెడ్డి,ఏపిఎం నల్లప్ప,ఏపిఒ చంద్రకళ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి అంజినేయులు,వెటర్నరీ డాక్టర్ ఉషా,వ్యవసాయశాఖ ఏఈఓ మురళికృష్ణ,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.


స్పందనలో ఫిర్యాధులు స్వీకరిస్తున్న తహాశీల్దార్ విజయలక్ష్మి.

## అనంత మట్టిని ఢిల్లీకి చేర్చిన యువత

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త
అనంత మట్టిని ఢిల్లీ కర్తవ్యపత్ ఏర్పాటు చేసిన భారీ అమృత్ కలశంలో వేసి స్వాతంత్ర్య అమరవీరులకు ఘనంగా అర్పించి మేరి మట్టి మేరి దేశ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో నెహ్రూ యువ కేంద్రం అనంతపురం అనుబంధ సంస్థలు అయిన ప్రగతి పథం యూత్ అసోసియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు, మేరీ మట్టి మేరీ దేశ్ అనంతపురం , సత్యసాయి జిల్లాల నోడల్ ఆఫీసర్లు బిసాతి భరత్, సుంకర రమేష్, బిసాటి జీవన్ కుమార్, జయమారుతి పాల్గొన్నారు. ఈ సందర భ్ంగా నోడల్ అధికారులు మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవం ముగింపు సందర్భంగా మరియు దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అమరులైన వీరులను స్మరించుకోవడం కోసం యువతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంత గానో దోహదపడతాయన్నారు. భారతదేశంలో నలు మూలల వున్న అన్ని రాష్ట్రాల యువతను ఏకం చేసే దిశగా మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని భారత ప్రధాని నరేంద్రమోడి నిర్వహించడం చాలా ఆనందంగా వుందన్నారు. అందు లో మన అనంతపురం, సత్యసాయి జిల్లాల నుండి తమకు దక్కిన ఈ అవకా శాన్ని కల్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హృదయ పూర్వక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగ శుభ, ప్రగతి పథం యూ త్ అసోసియేషన్ పవన్, తుకా రాం , పనీశ్వర్, గణేష్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ నందిత, గణేష్, కీర్తి, నెహ్రూ యువ కేంద్ర జాతీయ యువ వాలంటీర్లు, ఉమ్మడి అనం తపురం జిల్లా గ్రామ వార్డు సచివాలయాల వాలంటీర్లు పాల్గొన్నారు.


మట్టి కలశాలతో వున్న దృశ్యం

## ఎంపీ గోరంట్ల మాధవ్ పై ఫోలీసు స్టేషల్లో ఫిర్యాదు

బుక్కరాయసముద్రం,
అక్టోబర్ 30 ప్రభాతవార్త
హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ ఈ నెల 26న వైసిపి సామాజిక బస్సు యాత్రలో టిడిపి అదినేత నారా చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వాఖ్యలపై సోమవారం బుక్కరా య సముద్రం మండల టిడిపి నాయకులు అందరు కలసి బుక్క రాయ సముద్రం పోలీసు స్టేషన్‌ల్లో సిఐ నాగార్జునరెడ్డికి ఫిర్యాదుచేశారు.ఈ సంద ర్భంగ వారు మాట్లడుతూ ఎంపి గోరంట్ల మాధవ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.చంద్రబాబునాయుడుకు ఏ మైనా జరిగితే దానికి పూర్తి భాధ్యత వైసీపీ ప్రభుత్వానిదే,ఇప్పటికి అరెస్టుచేసి 50 రోజులైనా ఒక్క ఆధారంకూడ చూపలేదు,ఎప్పటికైనా చంద్రబాబునాయుడు మచ్చలేని చంద్రునిగా జైల్‌నుండి బయటికి వస్తారన్నారు.ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గం ద్విసభ్యకమిటి సభ్యలు ముంటిమడుగు కేశవరెడ్డి,ఆలం సరసా నాయుడు, జిల్లా టిడిపి సీనియర్ నాయకులు మాజి జడ్పిటీసి రామ లింగారెడ్డి,జిల్లా అధికార ప్రతినిది పర్వతనేని శ్రీధర్‌బాబు,మండల కన్వీనర్ అశోకుమార్, లక్ష్మినారాయణ,కేశన్న,ఎస్.నారాయణస్వామి, మాజీడీలర్ జింకాశివా,మాజి ఎంపీటీసీ చెరుకూరి నారాయణస్వామి, నరేంద్రయాదవ్, చితంబరి,హారి, బాబయ్య దేగల క్రిష్ణమూర్తి,తదితిరులు పాల్గొన్నారు.


సిఐ కి ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

## నార్పల పోలీసుల ఆధ్వర్యంలో 2కెరన్

నార్పల రూరల్,
అక్టోబర్ 30 ప్రభాతవార్త
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 2కెరన్ నిర్వహించారు. రన్ ఫర్ యూనిట్‌లో భాగంగా సమైక్య తను చాటుతూ స్థానిక బాలుర పాఠశాల క్రీడామైదానం నుండి నార్పల కొత్త బస్టాండ్ వరకు సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్టోబర్ 31వతేదీ దేశ మాజీ హోంమంత్రి సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ సమైక్యత దివస్‌ని పురస్కరించుకుని స్థానిక పోలీసులు, విద్యార్థులు, క్రీడాకారులు, జర్నలి స్టులు, వాకర్లు, స్థానిక ప్రజలతో కలిసి 2కెరన్ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక పోలీసు సిబ్బంది రాము, అమర్, దివాకర్, అనిల్‌కుమార్, హాకీ శిక్షకుడు వెంకటరామిరెడ్డి, పాత్రికేయులు వెంకటరాముడు, షేర్‌ఖాన్, దిలీప్, వాకర్లు ప్రకాష్, శేషు, సురేష్, జాఫర్, సునీల్‌కుమార్‌రెడ్డి, శివ, షెక్షావలి, ప్రతాప్, శంకర్‌రెడ్డి, షరీఫ్, భాస్కర్‌రెడ్డి, రాజా, రహంతుల్లా, ఖలీల్, జాఫర్‌హుస్సేన్, పీరా, బాబావలి, హాకీ క్రీడాకారులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ చేస్తున్న దృశ్యం

## ఘనంగా ఎస్కే యూనివర్సిటీ గ్రూప్-బి పోటీలు ప్రారంభం

అనంతపురం న్యూటౌన్,
అక్టోబర్ 30 ప్రభాతవార్త
ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తి అనంతపురంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఎస్కేయూ ఉపకులపతి ఆచార్య మాచినేని రామకృష్ణరెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడల మానసిక వికాసానికి, తోడ్పడలేయని, క్రీడలను చదువుతోపాటు సమానంగా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ పోటీలందు 21 ఒక్క కళాశాలలు 4 క్రీడలందు పాల్గొంటున్నా యని గెలుపోటములు సమానంగా స్వీకరించాలని, క్రీడాస్ఫూర్తితో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయూ క్రీడా కార్యదర్శి ప్రొ.ఎంవి. శ్రీనివాసన్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ ఎం.జబివుల్లా, ఎ.శ్రీనివాస్, ఇతర అధ్యాపకులు వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్ పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

## ఆక్రమణదారుల నుంచి భూమి కాపాడండి
### - స్పందనలో అధికారులను కోరిన ఏసిఎఫ్ఐ నాయకులు

అనంతపురం కల్చర్,
అక్టోబర్ 30 ప్రభాతవార్త
ఆక్రమదారుల నుంచి శివాలయం కోసం, వికలాంగుల కోసం కేటాయించిన భూమిని అధికార పార్టీ చెందిన కొందరు కబ్జా చేశారని, ఈ భూమిని కాపాడాలని యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (ఏసిఎఫ్ఐ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆర్.మహ్మద్ షఫి, జిల్లా ఉపాధ్యక్షులు రొళ్ల భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా సరస్వతి, హ్యూమన్‌రైట్స్ వైస్ చైర్మన్ ముంతాజ్‌బేగం అధికారులను కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్‌లో అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. బుక్కరాయ సముద్రం మండల పరిధలోని గాంధీ నగర్‌లో 13 సెంట్ల ప్రభుత్వ భూమిని శివాలయం అభివృద్ధి కోసం, వికలాంగుల కోసం స్థలాన్ని కేటాయించా రన్నారు. అయితే ఆ స్థలాన్ని అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. ఇదే విషయాన్ని గతంలో తహాశీల్దారు కార్యాలయంలో తహాశీల్దారును కలసి ఫిర్యాదు చేశామన్నారు. అయి నప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో స్పందనలో ఫిర్యాదు చేసినట్లు వారు మీడియాతో వెల్లడించారు. కార్యక్రమంలో ఏసిఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏసిఎఫ్ఐ నాయకులు

## ఇళ్లు లేని నిరుపేదల పొట్ట కొట్టొద్దు
### - ఆలం వెంకటనరసానాయుడు

నార్పల రూరల్,
అక్టోబర్ 30 ప్రభాతవార్త
మండలంలోని గూగూడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను రద్దు చేయకూడదంటూ టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు తహాశీల్దార్‌కు సోమవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆలం వెంకటనరసానాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రద్దు చేస్తూ లబ్దిదారులకు నోటీసులు జారీ చేసిందన్నారు. ఇది ఎంత వరకు సమంజసమన్నారు. ఇళ్లు, స్థలం లేని నిరుపేదలకే కదా గత ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేసిందని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇంటి స్థలాన్ని రద్దు చేసి పేదల పొట్ట కొట్టవద్దన్నారు. తహాశీల్దార్ వివ రణ ఇస్తూ అర్హులు వుంటే విచారణ చేసి తప్పకుండా న్యాయం చేస్తామని హా మి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎర్రినాగప్ప, మాజీ జెడ్ పిటిసి జాఫర్, మాజీ ఆలయ కమిటీచైర్మన్ రాజన్న, పిఒ రాజన్న, నాగలిం గప్ప, ఆర్.రాజన్న, ఓబులేసు, కుళ్లాయప్ప, అంకన్న, నాగార్జున, తెలుగు యువత చంద్రబాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పిఎల్ లక్ష్మినారాయణ, ఆదినారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

## జెసి సోదరుల రూటే సపరేటు

( మొదటి పేజీ తరువాయి ) తమ బలాన్ని పెంచుకునేందుకు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు సోమవారం మాజీ మ ంత్రి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి మండలంలో ప్రకటించారు. మండలంలోని లచ్చుంపల్లి ప్రాంతంలో జెసి సోదరులు పర్యటించి హెచ్ఎల్‌సి ఆయకట్టు కింద దెబ్బతిన్న పత్తి, మిరప పంటలను పరిశీలించి రైతులతో ముచ్చటించారు. పండించిన పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పెద్దవడుగూరు ప్రాంత రైతు ఆదుకునే విధంగా కాలువలకు నీళ్ల వదలాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్నా నదిలో ఎమ్మెల్యేపెద్దారెడ్డి ఇసుకతో ఎక్కువగా చేపట్టాడని, తద్వారా ఏర్పాడిన గుంతలు కనపడకుండా ఉండేందుకు హెచ్ఎల్‌సి నీరు వదిలారని, అందుకే పెద్దవడుగూరు ప్రాంత రైతులకు నీళ్ల రావడం లేదని జెసి ప్రభాకర్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. పెద్దవడుగూరులోని టిటిడి కళ్యాణ మండపంలో ఆ ప్రాంత రైతులతో మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి, పెద్దవడుగూరు టిడిపి మండల కన్వీనర్‌కొండూరు కేశవరెడ్డి తదితరులు ప్రత్యేకంగా సమావేశం అయి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎ ంపి జెసి దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. పెట్టుబడులు ఎక్కువగాపెట్టి రైతులు నష్టపోవడం బాధగా ఉందన్నారు. సాగునీళ్లతో రైతులకు ఇబ్బందులను అధికారులు దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వివరించారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ సోదరుడు జెసి దివాకర్‌రెడ్డికి పెద్దవడుగూరు మండలం అంటే ఎంత ఇష్టమ ని, ఆయన ఇక్కడికి రావడం సంతోషంగా ఉందన్నారు. పంట పెట్టుకోవడం కూడా రాక పత్తి రైతులు ఇబ్బంది పడుతున్నందున మంచి గిట్టుబాటు ధరతో పత్తిని కొనేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాటి కోటేశ్వరాలయంలో చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు - 101 టెంకాయలు కొట్టిన టిడిపి శ్రేణులు

అనంతపురం అర్బన్,
అక్టోబర్ 30 ప్రభాతవార్త
చంద్రబాబు ఆరోగ్యం కోసం, వెంటనే బెయిల్ రావాలని కోరుతూ టిడిపి అర్బన్ పార్టీ శ్రేణులు కాటకోటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సోమవారం అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించి ఇబ్బందులకు గురి చేడాన్ని నిరసిస్తూ చల్లా పద్మావతి ఆధ్వర్య ంలో ఈ రోజు సంజీవపురం కాటికోటేశ్వర స్వామి దేవస్థానంలో బాబు పేరు మీద పూజలు నిర్వహించి వారు ఆరోగ్యం బాగుండాలి అని దేవుడు అండగానిలవాలని, మచ్చలేని చంద్రుడిలా నిర్దోషిగా విడుదల కావాలని 101 టెంకాయలు కొట్టి మొక్క తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శివబాల, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, రాష్ట్ర బెస్త సాధికార కమిటీ సభ్యులు షణ్ముఖ, నాయకులు నెట్టెం కొండయ్య, బాలప్ప, ఈడిగ మారుతిగౌడ్, సున్నం శ్రీనివాసులు, గంగవరం అంజి, అల్లం ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


కొబ్బరి కాయలు కొడుతున్న దృశ్యం

## పంచాయితీ అభివృద్ధే మా లక్ష్యం
### - సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్,
అక్టోబర్ 30 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీ అభివృద్దే మా లక్ష్యమని గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీలోని ప్రతి కాలనీలో సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు సోమవారం పంచాయితీలోని చంద్రబాబునగర్‌లో ఎం.జి.ఎన్ఆర్.జిఎస్ నిధులతో డ్రైనేజీ కాలువ ను ఎంపిటిసి సభ్యురాలు వేయిస్తుండంతో ఆ పనులను పరిశీలించడం జరిగి ందన్నారు. పంచాయితీలోని సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకరా వడంతో వాటీని వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోయే ఆ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలైన తాగునీరు,వీదిలైట్లు,సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు ఎమ్మెల్యే సహకారంతో వేయించి ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చేయడంజరుగుతుందన్నారు.


డ్రైనేజీ కాలువను పరిశీలిస్తున్న సర్పంచ్

## పోలీసు త్యాగాలపై సెమినార్

అనంతపురం, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి
ఎస్పీ అన్బురాజన్ ఆదేశాలతో సోమవారం సెంట్రల్ యూనివర్శిటీలో పోలీసుల త్యాగాలపై సెమినార్ నిర్వహించారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలలో నిర్వహించిన ఈ సెమినార్‌లో ప్రత్యేక అతిథి రోహిత్ వసంతం, ఫ్యాక్టల్టీ ప్రణతి, ఎస్ఐలు మగ్బుల్, బాలా జీనాయక్‌లు పాల్గొన్నారు. పలువురు వక్తలు మాట్లాడారు. ఏ వ్యవస్థ అయినా సరిగా సాగాలంటే పోలీసు పాత్ర కీలకమని అన్నారు. అమర వీరు ల త్యాగాలను గుర్తించి ఆ త్యాగమూరత్తులను స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు.

## ఇటుకలపల్లి ఎస్ఐని కలిసిన వైఎస్సార్‌సీపి నాయకులు

అనంతపురం రూరల్,
అక్టోబర్ 30 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్రరెడ్డిని ఆయన ఛాంబర్‌లో సోమవారం రూరల్ మండల వై ఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,మండల కన్వీనర్ గోవిం దరెడ్డి, ఎంపిటిసిలు కెపి.సోమశేఖ ర్‌రెడ్డి,సునీల్ దత్తారెడ్డి, రాగే రేవతి పెద్దప్ప, సర్పంచులు సావిత్రి శ్రీనివాసులు,ప్రశాంత్‌కుమార్,జెసిఎస్ కన్వీనర్2 జయచంద్రారెడ్డి,నాయకులు లింగమయ్య, చియ్యేడు ఉప సర్పంచ్ చెన్నయ్యతో పాటు నాయకులు మర్యాద పూర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటుకల పల్లి పోలీసు స్టేషన్ పరిధీలోని గ్రామాల్లో ప్రజలందరికి అందుబాటులో ఉండి గ్రామాల్లో ఎటువంటీ అవాంఛనీయ సంఘటనాలు జరుగకుండా చూడాలని నూతన ఎస్ఐ రాఘువేంద్రరెడ్డిని వారు కోరడంతో ఎస్ఐ స్పందిస్తూ తప్పకుండా ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ పరిధీలోని గ్రామల ప్రజలం దరికి నిత్యం అందుబాటులో ఉంటు వారికి ఎటువంటీ సమస్యలు వచ్చిన ఆ సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తాన్నారు.


ఇటుకలపల్లి ఎస్ఐకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా నేతలు

## 14 మంది మట్కారాయుళ్లపై బైండోవర్

అనంతపురం, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి
అనంతపురం నగరంలోని ఒన్‌టౌన్ పోలీసు సస్టేషన్ పరిధిలో ఉన్న 14 మంది మట్కారాయుళ్లపై బబైండోవర్ కేసులు నమోదు చేశారు. వారందరినీ కళ్యాణదుర్గం ఆర్డీవో ఎదుట హాజరుపరిచారు. రాబోవు ఏడాది కాలంలో ఎలాంటటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండేందుకు ఒక్కొక్కరి నుంచి రూ.2లక్షల ష్యూరిటటీ బాండ్లు తీసుకున్నారు.


బైండోవర్ చేసిన వారిని చూపుతున్న పోలీసులు

## ఎంపి గోరంట్ల మాధవ్‌పై పోలీస్‌స్టేషన్‌లో తెలుగుదేశం ఫిర్యాదు
### - చంద్రబాబును చంపాలని వైసిపి కుట్ర పండుతోందని మాజీ మంత్రి కాలువ ఫిర్యాదు - నాలుగవ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ప్రతి అందజేత

( మొదటి పేజీ తరువాయి ) అనంతపురం పట్టణ నాలుగో పోలీస్‌స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రభాక ర్‌చౌదరితో కలిసి మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు లేఖలో కాలవ శ్రీనివాసులు పేర్కొన్న ప్రకారం రాయ దుర్గం స్థానం నుంచి 2014లో ఎమ్మెల్యేగా గెలిచారని, రాష్ట్ర సమా చార శాఖ మంత్రిగా తన పని చేశానని, ఇప్పుడు టిడిపి పొలిట్‌బ్యూరో మంబర్‌గా ఉఆన్ననని చెప్పుకొచ్చారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నీ జైల్లో చంపాలని చూస్తున్నారని అను మానాలు వ్యక్తమవుతు న్నాయి. 26వ తేదిన సంవత్సరంలో జరిగిన బస్సు యాత్ర సభలో 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారు చంద్రబాబు నాయుడు చస్తారు ఇది గ్యారెంటీ అంటూ హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ బహి రంగంగానే వ్యాఖ్యలు చేశారని, ఈ వ్యాఖ్యలతో తమ నేతను ఏమైనా చేస్తారని అనుమానం వస్తోందని, ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవా లని పోలీసులకు ఇచ్చిన లేఖలో కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకంలతో టిడిపి జిల్లా నేతలు మాట్లాడుతూ.. ఎలాంటి అవినీతి అక్రమాలు చేయకపోయినా కేవలం రాజకీయ కుట్రలతో మాజీ సీఎం చంద్రబాబు నాయుడును సీఎం జగన్ అరెస్టు చేయించి జైలుకు పంపించా రని ఆందోళన వ్యక్తం చేశారు. రాజమండ్రి కారాగారంలో చంద్రబాబు నాయుడు హత్యకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. గత 50 రోజులుగా జైల్లోఉన్న చంద్రబాబుకు సరైన వైద్యం అందించకపోవడంతోపాటు మౌలిక సదుపాయాలు కూడా అంతంత మాత్ర మే కల్పిస్తున్నారన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం వ్యవస్థలను మేనేజ్ చేస్తూ ప్రతిపక్షాలను తొక్కేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి శ్రీధర్‌చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లే శివబాల, అనంతపురం మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తలారి ఆదినారాయణ, వడ్డెర కార్పోరేషన్, మాజీ డైరెక్టర్ దేవళ్ల మురళీ, టిడిపి అర్బన్ అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌గౌస్ మొహిద్దీన్ తదితరులు ఉన్నారు.

## వైసీపీ పట్ల ప్రజా విశ్వాసం ఎన్ని పార్టీలు కలిసినా ప్రజలు విశ్వసించరు

( మొదటి పేజీ తరువాయి ) వారి పాలనలో ఏమి అభివృద్ధి చేశారో ప్రజలంతా చూశారని విమర్శిం చారు. చంద్రబాబునాయుడు తన పాలనలో స్కాంలకు పాల్పడి ఆధారాలతో సహా అవి బయట పడి జైలుకు వెళ్లారన్నారు. తమ అవినీతిని కప్పి పుచ్చుకునేందుకు టీడీపీ నేతలు కళ్లకు గంతలు కట్టుకుని నిరన వ్యక్తం చేస్తున్నాయని, ఐదేళ్ల పాల నలో ప్రజలకు గంతలు కట్టి దోచుకున్నారని, విమర్శించారు. నేడు టీడీపీ దోచుకున్న బాగోతం రోజుకొకటి బయటపడుతుంటే.. వాటిని చూడలేక వారి కళ్లకు వారే గంతలు కట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను మేనేజ్ చేస్తోందని, టిడిపి నేతలు మాట్లాడుతున్నారని, వాస్తవానికి వ్యవస్థలను మేనేజ్ చేసిన చరిత్ర చంద్రబాబు నాయుడుదని, 18 కేసుల్లో గతంలో స్టేలు పొందారని విమర్శించారు. చంద్రబాబుపై ఉన్న 18 కేసుల్లో కూడా త్వరలోనే స్టేలు తొలగిపోయి వాటిపై కూడా విచారణలు మొదలవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా మరోమారు వైసీపీ వెంట ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఆయా కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు లక్ష్మిదేవి, చింతకుంట సుశీలమ్మ, అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, వైసీపీ నేతలు చితకుంట మధు, తిరుపా ల్‌రెడ్డి, సుబ్బయ్య, రఫి, నీలూరు సురేష్, ఇదాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా BHUMI POGULA SRINATHA, S/o BHUMI POGULA VENKATA RAMUDU, H.No.00, LAKHUM PALLI (V), PEDDAVADUGURU (M), ANANTAPUR (D) - 515405, ANDHRA PRADESH నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : BHUMIPOGULA SRINATHA
SY NO: 450-A, Total: 150 Sq feet
The property is situates in PEDDAVADUGURU MANDAL with the following particulars.
DOC NO: 1064/2023
East: Plot No: 23, South: 30 Feet Road, West : Plot No: 21, North: Plot No: 19
C.RAMESHNATH REDDY (Advocate), ANANTHAPUR

**CHANGE OF NAME**
My original name is HAKEEM HUSSAIN BASHA S/o HAKEEM NABISA. But, I was called as Shaik Hussain Basha S/O Shaik Nabi Sab.Now, my correct name is called as HAKEEM HUSSAIN BASHA S/o HAKEEM NABISA, R/o D.No. 9/555-A, Uppara street, Gooty, Anantapur District, A.P, 515401 FOR ALL PURPOSES

**CHANGE OF NAME**
I, ASHOK REDDY YELLANURU (OLD NAME) S/o RamaMohan Reddy Yellanuru H-NO 15/1010-4-3, TEACHERS COLONY, TADIPATRI, ANANTAPUR DIST, ANDHRA PRADESH. CHANGING MY NAME FROM ASHOK REDDY YELLANURU (OLD NAME) TO ASHOK REDDY YELLANUR (NEW NAME) . HENCE FORTH,I WILL BE CALLED AS ASHOK REDDY YELLANUR (NEW NAME) FOR ALL PURPOSES

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం
### - వాల్మీకి సంఘము ఉపాధ్యక్షుడు గొరవ నల్లప్ప

గార్లదిన్నె,
అక్టోబర్ 30 ప్రభాతవార్త
గార్లదిన్నె మండల పరిధిలోని పెనకచర్ల కొత్తపల్లి గ్రామానికి చెందిన బోయ రాజశేఖర్ భార్య బోయ ఎల్లమ్మ 29/10/2023వ తేదిన ఇంటిలో సమయంలో ఉరి వేసుకుని మృతి చెందినటువంటి వారి కుటుంబ సభ్యులకు గార్లదిన్నె మండలం వాల్మీకిసంఘం ఉపాధ్యక్షుడు గొరవ నల్లప్ప ఆధ్వర్యంలో రూ. 5 వేలను ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. యల్లమ్మ కూతుర్లకు భవిష్యత్తులో చదువుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు పరమేష్, రామకృష్ణ,పవన్, దాసరి ఓబి తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

## నేడు స్కూల్‌లో జాతీయ సమైక్యత దినోత్సవం
### నిర్వహించండి - సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్‌రావు ఆదేశం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త
సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం అన్ని పాఠశాలల్లోనూ జాతీయ సమైక్యత పరుగు, ప్రతిష్ఠ కార్యక్రమాలను చేపట్టాలని సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాదరావు సోమవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ప్రతి ఏడాది అక్టోబర్ 31వ తేదిన ఈ జాతీయ సమైక్యత దినో త్సవం దేశ వ్యాప్తంగా జరుపుకోవడం ఆనవాయితీ అని, జాతీయ సమైఖ్యత, సమగ్రత, అంతర్గత భద్రత కోసం సార్దర్‌వల్లభాయ్ పటేల్ చాలా కృషి చేశారన్నారు. ఆ కృషిని కొనియాడుతూ, ఆ స్ఫూర్తిని భావితరాలలో నింపేలాగా ఈసమైఖ్యత దినోత్సవం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వహిస్తున్నాయన్నారు. అందువల్ల జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, అన్ని ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల్లో మంగళవారం పాఠశాల అసెంబ్లీకి ముందుగానే విద్యార్థుల చేత జాతీయ సమైఖ్యత పరుగును తప్పని సరిగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత విశేషాలను, జాతి కోసం ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరించి తనంతరం జాతీయ సమైక్యత ప్రతిజ్ఞను చేయించాలన్నారు. ఈ కార్యక్ర మాలకు సంబంధించిన ఫోటోలను, చిన్నచిన్న వీడియోలను సంబంధత గ్రూపుల్లో పోస్టు చేయాలన్నారు.

## జిల్లాను ఎండబెట్టి ఇతర జిల్లాలకు నీటి తరలింపు సరైందికాదు..!

( మొదటి పేజీ తరువాయి )మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం వెంటనే డ్యాం భద్రతను సంపూర్ణంగా తనిఖీ చేయాల్సి ఉందన్నారు. పీఏబీఆర్ దెబ్బతింటే జిల్లా గొంతు ఎండుతుందని గ్రహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నీటి నిర్వహణ తెలియకపోతే ఈ విషయంలో పండిపోయిన ఎందరో పెద్దలు ఉన్నారని వారి సలహాలు, సూచనలు తీసుకోవా లన్నారు. హంద్రీనీవా నీటితో పీఏబీఆర్‌ను నింపుకోవాలని చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే వచ్చే వేసవిలో ఉమ్మడి అనంతపురం జిల్లా తీవ్రమైన తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటుందన్నారు. ఆశ చావక డ్యాం కింద మిరప, పత్తి, వరి తదితర పంటలు పెట్టుకున్నారని ఆయా పంటలను కాపాడటంపై దృష్టి పెట్టాలన్నారు. వేసవి రాకముందే ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో అనేక గ్రామాలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయని భవిష్యత్తు మరింత ఘోరంగా ఉండబోతోందని ఆలస్యం చేయ కుండా కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి తుంగభద్ర జలాశయం నుండి జిల్లా కు రావాల్సి నీటి వాటాను తెచ్చుకోవడం మన ముందున్న లక్ష్యమని మరువరాదన్నారు.

**ప్రతిపక్ష నేత చంద్రబాబును అరెస్టు చేసిన తీరు సరైందికాదు :**
రాష్ట్ర ప్రతిపక్ష నేత, రాష్ట్రానికి ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును ప్రభుత్వం అరెస్టు చేసిన తీరు సరైంది కాదని మాజీ మంత్రి, ఏపీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు. చంద్రబాబు నిజంగా తప్పు చేసివుంటే నేర నిరూపణ జరిగి చట్టం తన పని తాను చేసుకుపోతుందని అంతమాత్రానికి ఆయన్ను ఇలా నెలల తరబడి నిర్బధించడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా ఆయన విడుదలయ్యేలా చూడాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొడిపాటి రామా నాయుడు, వడ్ల ఆంజినేయులు, సోనియా శీనా, అబ్బాస్, ఇంద్రావతి ఓబులేసు, ఖాన్, రాము తదితరులు పాల్గొన్నారు.

